పూరేడు గుట్ట జాతరను విజయవంతం చేయాలి

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధువంశీకృష్ణ

చిట్యాల, ఫిబ్రవరి 19 : మండలంలోని వెంచరామి శివారులో నిర్వహించనున్న పూరేడు గుట్ట మినీ మేడారం జాతరను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధువంశీకృష్ణ అన్నారు. చిట్యాల టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతరలో రూ. 31 లక్షలతో మౌలిక వసతులతో పాటు బస్సు సౌకర్యం కల్పించామన్నారు. సమావేశంలో ఎండీ రాజ్‌మహ్మద్, చిలుకల రాయ కొమురు, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

వెంకటాపూర్, ఫిబ్రవరి 19 : మండల కేంద్రంలోని తాళ్లపాడు సెంటర్‌లో టవేరా వాహనం అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ఘటన సోమవారం ఉదయం జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. మండల కేంద్రం నుంచి పెట్రోల్ పంపు వద్దకు ముగ్గురు మైనర్లు టవేరా వాహనంలో బయలు దేరారు. ఈ క్రమంలో వేదవ్యాస పాఠశాల సమీపంలోకి రాగానే వాహనం అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో అందులో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలు కాగా 108 వాహనంలో దవాఖానకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సమ్మిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రతిఘటన పార్టీ మాజీ సభ్యులు

సమ్మిరెడ్డి సేవలు చిరస్మరణీయం

గణపురం, ఫిబ్రవరి 19 : పేదల కోసం నిస్వార్థంగా పనిచేసిన కామ్రేడ్ రేగూరి సమ్మిరెడ్డి సేవలు చిరస్మరణీయమని ప్రతిఘటన పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆ పార్టీ మాజీ దళసభ్యుడు, గణపురం పీఏసీఎస్ మాజీ చైర్మన్ సమ్మిరెడ్డి సంతాప సభను సోమవారం ఆయన స్వగ్రామమైన మండలంలోని బస్వరాజుపల్లిలో నిర్వహించారు. ప్రసాదన్న ముఖ్య అతిథిగా హాజరై సమ్మిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పోరాటంలో ముందుండే సమ్మిరెడ్డికి ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. కార్యక్రమంలో కాక లింగన్న, పల్లెబోయిన స్వామి, లతక్క, పైడిపెల్లి రమేశ్, రత్నం రవి, తాటి వెంకన్న, విజయ్, వీరన్న, సాగర్, కుక్కమూడి లింగన్న, జనార్దన్, భిక్షపతి, ఆకుల రవి, సుంకరి సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి, విడిదినేని అశోక్, పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ ఎదుట 11 మంది బైండోవర్

పలిమెల, ఫిబ్రవరి 19 : మండలంలోని పలు గ్రామాల్లో ఆటవీ జంతువుల వేటకు విద్యుత్ తీగలు అమర్చిన తొమ్మిది మంది వ్యక్తులను పట్టుకొని తహసీల్దార్ ఎదుట సోమవారం బైండోవర్ చేసినట్లు ఎస్సై తమాషారెడ్డి తెలిపారు. అలాగే గుడుంబా సరఫరా చేస్తూ పట్టుబడిన మండల కేంద్రానికి చెందిన కుమ్మరి సారయ్య, మహాముత్తారం మండలం పెగడపల్లికి చెందిన వీర్‌పాల్‌ను రూ. లక్ష పూచీకత్తుపై బైండోవర్ చేశామన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అడవి జంతువులను వేటాడేందుకు, పంట పొలాల చుట్టు రక్షణ కోసం విద్యుత్ తీగలు పెట్టొద్దని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై రౌడీషీట్ నమోదు చేసి హత్యా నేరం కింద కేసులు నమోదు చేస్తామన్నారు. గుడుంబాను తయారు చేసినా, విక్రయించినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

గట్టమ్మ వద్ద మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

గట్టమ్మకు భక్తుల తాకిడి

ములుగు రూరల్, ఫిబ్రవరి 19 : జిల్లా కేంద్రంలోని గట్టమ్మ దేవాలయానికి సోమవారం నుంచి భక్తుల తాకిడి పెరిగింది. రేపు మేడారం జాతర ప్రారంభం కానున్నందున భక్తులు మేడారానికి చేరుకుంటున్నారు. మార్గమధ్యంలో మొదటి మొక్కుల తల్లి గట్టమ్మ వద్ద పూజలు చేసి వెళ్తున్నారు. దీంతో గట్టమ్మ వద్ద రద్దీ పెరిగింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

REAL ESTATE

PLOT FOR SALE

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు 2 వేలకు 1గజం భూమి, యాదగిరిగుట్ట దగ్గర @ ఆలేరు, జీడికల్లు రామాలయ, ప్రసిద్ధ శివాలయం దగ్గర్లో, స్పాట్ రిజి. 100% వాస్తు. Cont: 9030769178. NTW-323015

★ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్‌లో KTK-8 ఇంక్లైన్ రోడ్డుకు 450 చ.గ.ల కమర్షియల్ ప్లాట్ అమ్మబడును. ఆసక్తి గల వారు సంప్ర. సెల్ నెం. 7815846353. NTW-321425

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720. NT-313892

CHANGE OF NAME

★I, MIRZA AKBARULLA BAIG (New Name), previously called AKBARULLA BAIG (Old Name), and R/o. H.No. 2-7-837, Alipura, Subedari, Hanumakonda City & Dist., T.S., for all purposes. NTW-00

CHANGE OF NAME

★I, AKINEPALLY RAJUKUMAR (New Name), previously called AKINAPELLY RAJAKUMAR (Old Name), and R/o. H.No. 1-51/2/A, Mariyapuram, Ookal Haveli, Geesugonda Mandal, Warangal Dist.-506330, T.S., for all purposes. NTW-00

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి

- దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి
- భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

వినతి పత్రాలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 19 : ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని భూపాలపల్లి కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లోని ప్రజాభవన్ నుంచి సిఫారసు చేసిన సమస్యలను పరిశీలించి ప్రజలకు శాశ్వత న్యాయం చేకూర్చాలని అధికారులను ఆదేశించారు. ప్రజకు ఎలాంటి సమస్యలున్నా ప్రజావాణి ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. ప్రజావాణిలో డబుల్ బెడ్రూం ఇండ్లు, భూ సమస్యల పరిష్కారం, పెన్షన్ల కోసం 26 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, అర్జీలు తిరస్కరణకు గురైతే ఆ విషయాన్ని సంబంధిత వ్యక్తికి తెలపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బంది వివరాలు అందజేయాలి

వేతనాలు పొందుతున్న ప్రతి సిబ్బంది వివరాలను అందజేయాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టట్‌లో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ, సిబ్బంది జాబితా తయారీ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిబ్బంది జాబితా ఇవ్వని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణికి భూపాలపల్లి జిల్లా నుంచి 464 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 262 సింగరేణివి కాగా, 202 ఆయా శాఖలకు సిఫారసు చేశామని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జాతరకు మూడు రోజులు సెలవులు ప్రకటించాలి

గోండ్వానా పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి

మాట్లాడుతున్న పూనెం సాయి

ఏటూరునాగారం, ఫిబ్రవరి 19 : మేడారం జాతరకు మూడు రోజులు సెలవులు ప్రకటించాలని గోండ్వానా పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి కోరారు. సోమవారం మండలకేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. 21 నుంచి 23 వరకు సెలవులు ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. మేడారం ట్రస్టుబోర్డులో గిరిజనేతరులను డైరెక్టర్లుగా నియమించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. గిరిజనేతరులను తొలగించకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. సమావేశంలో సంఘం జిల్లా అధక్షుడు రేగ గణేశ్, జిల్లా కార్యదర్శి వెంకటకృష్ణ, నాయకులు పూనెం ప్రతాప్, పాయం కృష్ణ, కారం రాజబాబు పాల్గొన్నారు.

బస్ పాయింట్‌ను ప్రారంభిస్తున్న తహసీల్దార్ వీరస్వామి

మేడారం బస్‌పాయింట్ ప్రారంభం

మంగపేట ఫిబ్రవరి19 : మండల కేంద్రంలోని గంపోనిగూడెం రైతు వేదిక వద్ద మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో మేడారం బస్ పాయింట్ ఏర్పాటు చేయగా సోమవారం తహసీల్దార్ వీరస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు ఆర్టీసీ సేవలను వినియోగించుకొని సురక్షిత ప్రయాణం చేయాలని సూచించారు. జాతర ముగిసేదాక సర్వీస్‌లు నడుస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణప్రసాద్, మణుగూరు ఆర్టీసీ అధికారులు, తహసీల్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భూపాలపల్లి పరిధిలో ట్రాఫిక్ మళ్లింపు : ఎస్పీ

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 19 : మేడారం మహాజాతరకు తరలివచ్చే భక్తులకు భూపాలపల్లి జిల్లా పరిధిలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ కిరణ్ ఖరే సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు చేపడుతున్నామని, ప్రజలు, వాహనదారులు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, పెద్దపల్లి, మంచిర్యాల తదితర జిల్లాల నుంచి వచ్చే ప్రైవేట్ వాహనాలు కాటారం, చింతకాని క్రాస్, యామన్‌పల్లి, పెగడపల్లి, సింగారం, కాల్వపల్లి క్రాస్ నుంచి మేడారం చేరుకుని తిరుగు ప్రయాణంలో అదే రూట్‌లో రావాలన్నారు. ఆర్టీసీ బస్సులు కాటారం, భూపాలపల్లి, గాంధీనగర్ క్రాస్, గణపురం, జంగాలపల్లి, పస్రా, తాడ్వాయి మీదుగా మేడారం చేరుకుని తిరిగి ఇదే మార్గంలో ప్రయాణిస్తాయన్నారు. హనుమకొండ, వరంగల్, హైదరాబాద్ నుంచి వచ్చే ప్రైవేట్ వాహనాలు ములుగు, పస్రా మీదుగా మేడారానికి వెళ్లాలన్నారు. తిరుగు ప్రయాణంలో నార్లాపూర్, బయ్యక్కపేట, దూదేకులపల్లి, రాంపూర్, భూపాలపల్లి, రేగొండ మీదుగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. భూపాలపల్లి పట్టణం, సమీప ప్రాంతాల ప్రజలు చెల్పూర్, గాంధీనగర్, గణపురం, జంగాలపల్లి మీదుగా వెళ్లి రావాలని ఎస్పీ సూచించారు.

షాపుల మూసివేతపై పునరాలోచించాలి

గోవిందరావుపేట, ఫిబ్రవరి 19 : పస్రాలోని రోడ్డుకు ఇరువైపులా దుకాణాలను (మెడికల్ షాపులు మినహా) మూసివేయాలని పోలీసులు చిరు వ్యాపారులకు నోటీసులు అందించారు. జాతర సందర్భంగా పస్రా నుంచి మేడారం రహదారిలో ట్రాఫిక్ సమస్య ఎదురయ్యే అవకాశం ఉందని పోలీసులు అనడంపై వ్యాపారస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. జాతర సందర్భంగా ఎంతో కొంత సంపాదించుకోవచ్చని గిరిగిరి, అధిక వడ్డీకి అప్పులు తీసుకొని షాపులు ఏర్పాటు చేసుకున్నామని, ఇప్పుడు తమను మూసివేయాలనడం బాధగా ఉందన్నారు. తామంతా సామాన్యులమని తమ బాధలను దృష్టిలో ఉంచుకొని పునరాలోచించాలని వారు పోలీసులను కోరుతున్నారు. 19, 20వ తేదీల్లో సాయంత్రం వేళలతో పాటు 21 నుంచి 24 వరకు పూర్తి స్థాయిలో షాపులను మూసివేయాలనడం సబబు కాదన్నారు. ఈ విషయంపై మంత్రి సీతక్కను కలిసేందుకు వర్తక సంఘం సభ్యులు, చిరు వ్యాపారులు సిద్ధమవుతున్నారు.

భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్న చలువ పందిళ్లు

రామప్పలో మేడారం భక్తులకు ఏర్పాట్లు

క్యూలైన్లు, లైటింగ్ పనులు పూర్తి

వెంకటాపూర్, ఫిబ్రవరి 19 : రామప్ప దేవాలయానికి వచ్చే మేడారం భక్తులకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. రామలింగేశ్వరుడిని దర్శించుకునేందుకు క్యూలైన్లు, లైటింగ్ పనులు చేపట్టారు. ఎండ నుంచి ఉపశమనం కోసం చలువ పందిళ్లు వేస్తున్నారు. కాగా, సోమవారం భక్తులతో ఆలయం కిటకిటలాడింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి 20 వేల మంది పర్యాటకులు, అమెరికా, జర్మనీ దేశస్తులు రామలింగేశ్వరుడిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ చరిత్ర, విశిష్టతను టూరిజం గైడ్స్ వివరించగా ఆసక్తిగా విన్నారు. అనంతరం రామప్ప సరస్సుకు చేరుకొని బోటింగ్ చేసి ఆహ్లాదంగా గడిపారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

మహదేవపూర్, ఫిబ్రవరి 19 : మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మహదేవపూర్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి జీ రాంచరణ్ మొదటి, బాలికల పాఠశాల విద్యార్థి విష్ణుష్, సూరారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి అభినేష్ రెండో స్థానం సాధించారు. విజేతలకు మండల సైన్స్ నోడల్ అధికారి మడక మధు, హెచ్ఎం సత్యం, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. అలాగే మండలంలోని బొమ్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయి క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. హెచ్ఎం శంకరయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణపురంలో..

గణపురం : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో చెల్పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి రామ్ చరణ్ ప్రథమ బహుమతి సాధించి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. హెచ్ఎం దేసు సతీశ్‌కుమార్, ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమార స్వామి, రాంబాబు, షఖీరాబేగం, రమేశ్, శ్రీనివాస్, సదానందం, దేవేందర్, అష్జద్, అనిత, మసూద్ పాషా తదితరులు రామ్ చరణ్‌ను అభినందించారు.

మంగపేటలో..

మంగపేట : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మేనక మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్‌లతో విద్యార్థుల్లోని నైపుణ్యాలను గుర్తించడంతో పాటు వార్షిక పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టీఎల్ రవి, మండలాధ్యక్షుడు జాడి యుగేంధర్, రహీమ్, కేశవ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ముమ్మర తనిఖీలు

వెంకటాపురం (నూగూరు), ఫిబ్రవరి 19 : మండలంలోని కొత్తపల్లి క్రాస్ సమీపంలో ఎస్సై 2 రామారావు ఆధ్వర్యంలో సోమవారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగుడెం జిల్లా చర్ల నుంచి మండలానికి వచ్చి వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానిత వ్యక్తుల నుంచి పూర్తి వివరాలు సేకరించారు. తనిఖీల్లో పోలీసులు, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

కాటారం, ఫిబ్రవరి 19 : మండలంలోని ప్రతాపగిరి జీపీ పరిధి మర్రిపల్లికి చెందిన పోలం ఎర్రయ్య (40) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై అభినవ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎర్రయ్య మేకల కాపరిగా జీవనం సాగిస్తున్నాడు. గత కొన్నేళ్లుగా మద్యం సేవిస్తూ అతిగా ప్రవర్తిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం మద్యం తాగి ఇంటికి రాగా కుటుంబసభ్యులు మందలించారు. సోమవారం ఉదయం మేకలు కాసేందుకు వెళ్తున్నానని చెప్పి వెళ్లి పురుగుల మందు తాగి ఇంటికి వచ్చాడు. వాంతి చేసుకొని అపస్మారక స్థితికి చేరుకోగా గమనించిన కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య వెంకటలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

స్వరాజ్య స్థాపనకు కృషి చేసిన శివాజీ

శివాజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ఏటూరునాగారం, ఫిబ్రవరి 19 : దేశ చరిత్రలో ఛత్రపతి శివాజీ గొప్ప యోధుడని, హిందూ స్వరాజ్య స్థాపన కోసం ఎంతో కృషి చేశాడని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జే చిన్న అన్నారు. మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అకృత్యాలకు గురైన హైందవ స్త్రీలను చాందస వాదుల చేతుల నుంచి విడిపించిన గొప్ప వ్యక్తిగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం రవీందర్, అధ్యాపకులు ఎం విజయలక్ష్మి, రమేశ్‌కుమార్, బీ రేణుక, నవీన్, ఫాతిమా, సంపత్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం బస్టాండ్ నుంచి వై జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో సుంకరి ప్రవీణ్, సుదర్శన్ శర్మ, కత్తెర శ్రీను, పెయ్యల రాకేశ్, కందుల రాంకిషోర్, గాడిచర్ల రాజేశ్, పెండ్యాల ప్రభాకర్, ఇర్సవడ్ల నర్సింహారావు, వల్స సతీశ్, కమలేశ్ పాల్గొన్నారు.

మేడారం భక్తుల కోసం ఆర్టీసీ బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గండ్ర

ఆర్టీసీ బస్సులను వినియోగించుకోవాలి

భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 19 : మేడారం జాతరకు వెళ్లే భక్తులు ఆర్టీసీ బస్సులను వినియోగించుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మేడారం భక్తుల కోసం భూపాలపల్లిలో ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్‌స్టేషన్, ప్రత్యేక కౌంటర్‌ను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూపాలపల్లి డిపోకు ఇటీవలే 12 కొత్త బస్సులు అందించామన్నారు. బస్సుల్లో మేడారం వెళ్లే భక్తులు అమ్మవార్ల గద్దెలకు కిలో మీటరు దూరంలో దిగుతారని, తద్వారా దర్శనం సులభంగా అవుతుందన్నారు. కార్యక్రమంలో డీఎం గురిజాల లక్ష్మీనారాయణ, డిప్యూటీ మేనేజర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ డీఎం జియారెడ్డి, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్‌గౌడ్, దేవన్, క్యాతరాజు సాంబమూర్తి, ఆకుల మహేందర్, నరేశ్, తోట రంజిత్, బుర్ర కొమురయ్య, డ్రైవర్లు, కండక్టర్లు, ట్రాఫిక్ గైడ్స్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

మొగుళ్లపల్లి : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే సమ్మక్క-సారలమ్మ జాతరలో రూ .16 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మక్క, సారలమ్మల దీవెనలతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపీపీ యార సుజాతా సంజీవరెడ్డి, ఎంపీడీవో జయశ్రీ, ఎర్రబెల్లి పున్నం చందర్‌రావు, రఫీ, రాము, కుమారస్వామి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

క్లాత్ బ్యాగులు పంపిణీ చేస్తున్న బ్యాంక్, డీఆర్‌డీవో అధికారులు

క్లాత్ బ్యాగులను వాడుదాం

ఏటూరునాగారం, ఫిబ్రవరి 19 : మండలకేంద్రంలో పంజాబ్ నేషనల్ బ్యాంకు ఆధ్వర్యంలో సోమవారం క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు. మేడారం జాతరలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించి కాలుష్యాన్ని కాపాడుదామంటూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండు సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో శ్రీనివాస్, డీపీఎం చౌహాన్, ఏపీఎంలు సతీశ్, కమలాకర్, బ్యాంకు మేనేజర్ పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌పై పార్కింగ్‌తో ఇబ్బందులు

ములుగులోని రోడ్డుపై ఆపిన వాహనాలు

ములుగు రూరల్, ఫిబ్రవరి 19 : ములుగు జిల్లా కేంద్రంతో పాటు జంగాలపల్లి ఎన్‌హెచ్ వెంట ఉన్న మూడు మద్యం దుకాణాల వద్ద ఉదయం నుంచి రాత్రి వరకు మేడారం వెళ్లే ప్రైవేట్ వాహనాలు, ఆర్టీసీ బస్సులను పార్కింగ్ చేస్తున్నారు. దీంతో జాతరకు వెళ్లే ఇతర వాహనదారులు ట్రాఫిక్‌తో ఇబ్బందులు పడుతున్నారు. ఎన్‌హెచ్ పక్కన మద్యం షాపులు ఏర్పాటు చేయొద్దనే నిబంధనలున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకుండా జిల్లా కేంద్రం లో రెండు, జంగాలపల్లి క్రాస్ వద్ద ఒక షాపు ఏర్పాటుకు అనుమతులు ఇచ్చారు. సాధారణ సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకున్నా, జాతర సమయం కావడంతో ఆయా షాపుల వద్ద ట్రాఫిక్ జామ్ సమస్య ఏర్పడే అవకాశం ఉంది. అలాగే జిల్లాకేంద్రంలోని అన్ని షాపుల వద్ద పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో వినియోగదారులు సైతం వాహనాలను రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు. జాతర సమయంలో ఇలానేఉంటే భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ ఏర్పడే అవకాశం ఉంది.

డీపీఆర్వో శ్రీనివాస్‌రావు బాధ్యతల స్వీకరణ

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 19 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా పౌరసంబంధాల అధికారిగా భద్రాద్రి కొత్తగూడెం నుంచి బదిలీపై వచ్చిన ఎస్ శ్రీనివాస్‌రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ భవేశ్ మిశ్రాను కలెక్టరేట్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

నర్సరీల్లోని మొక్కలను వంద శాతం బతికించాలి

గణపురం, ఫిబ్రవరి 19 : మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లోని మొక్కలను వందశాతం బతికించాలని ఎంపీడీవో ఎల్ భాస్కర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని నర్సరీని ఆయన పరిశీలించి మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం మొక్కలకు నీళ్లు పట్టాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక బహిరంగ వేలం

కాటారం, ఫిబ్రవరి 19 : మండలంలోని విలాసాగర్‌లో అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను అధికారులు సీజ్ చేసి సోమవ